www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
18 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక






పచ్చదనం పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు

## భాగస్వాములు కావాలి

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు.

2



## నీలం మధుకు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలి

నీలం మధుకు పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ జిన్నారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

3



## 'సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు'

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వక్రభాష్యాలు చెబుతూ చరిత్రను వక్రీకరిస్తున్నాయని సీపీఎం జిల్లా నాయకులు డి.కిషన్ ఆరోపించారు.

4

# 'ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్‌కు షాక్'

**'కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్ పర్సన్'**

**'రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక'**

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతిచందు దంపతులు బీఆర్ఎస్‌ను వీడారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. స్రవంతి దంపతులతో పాటు ఆమె మామ, మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య కూడా కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన కేసీఆర్

- బీఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్టే.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి "వీర్లపల్లి శంకర్"
- తుక్కుగూడ కాంగ్రెస్ సభకు షాద్ నగర్ నుండి భారీ ఎత్తున కార్యకర్తల తరలింపు.
- 100 బస్సులు – 900 కార్లు, ఇతర బైక్ వాహనాలలో తుక్కుగూడ సభకు కాంగ్రెస్ శ్రేణులు



# మట్టి గణపతినే పూజిద్దాం

## అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** మాటి గణపతులు పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి కోరారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులో మున్సిపల్ శాఖ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను చెరువులో నిమర్జనం చేయడం మూలంగా కాలుష్యం పెరిగిపోయి జలచరాలు మృతి చెందుతున్నాయని అన్నారు. మున్సిపల్ వ్యాప్తంగా మట్టి వినాయకులను పూజించేలా ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మునిసిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.30 లక్షల సొంత నిధులతో యువజన సంఘం భవన నిర్మాణం

పటాన్ చెరువిశాలభారతి : యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోనెమ్మ బస్తిలో 30 లక్షల

..మిగతా 2లో



# యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **రూ.30 లక్షల సొంత నిధులతో యువజన సంఘం భవన నిర్మాణం**



**పటాన్ చెరువిశాలభారతి :** యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోనెమ్మ బస్తీలో 30 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన గోనెమ్మ యూత్ అసోసియేషన్ భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువత అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. విద్యారంగంతో పాటు క్రీడల్లో రాణిస్తున్న యువతకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాజు, నాయకులు కాసాల సుధాకర్, గుండమెళ్ళ రాజు, జీతయ్య, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన కేసీఆర్

- **బీఆర్ఎస్ కు ఓటేస్తే బిజేపికి ఓటేసినట్టే.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి "వీర్లపల్లి శంకర్"**
- **తుక్కుగూడ కాంగ్రెస్ సభకు షాద్ నగర్ నుండి భారీ ఎత్తున కార్యకర్తల తరలింపు.**
- **100 బస్సులు - 900 కార్లు, ఇతర బైక్ వాహనాలలో తుక్కుగూడ సభకు కాంగ్రెస్ శ్రేణులు**

**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన కేసీఆర్ తన స్వార్థ అధికార దాహానికి తెలంగాణ ప్రజలను బానిసలుగా మార్చుతున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటేస్తే అది నేరుగా బిజెపికి వేసినట్టేనని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డు లోని వీర్లపల్లిశంకర్ పార్టీ కార్యాలయం నుండి 100 ఆర్టీసీ బస్సులు 900 ఇతర వాహనాలతో సుమారు 15000 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తుక్కుగూడ సభకు తరలి వెళ్లారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కనివిని ఎరగని రీతిలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు. పరిగి రోడ్డు నుండి స్థానిక చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరిన వీర్లపల్లి శంకర్ సైన్యం చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ రాష్ట్రాన్ని ప్రజలకు కానుకగా అందజేస్తే కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఇష్టానుసారంగా పాలన సాగిస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రెండుసార్లు పరిపాలించిన కేసీఆర్ పాలనలో ఏ వర్గాలు సంతృప్తిగా లేవని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అడుగడుగున అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అందుకే వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల సహకారంతో నిలువరిస్తుందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళికలతో ఎన్నికల్లో దిగబోతుందని అందులో భాగంగానే తుక్కుగూడ సభకు ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిమందిగా తరలిరావడం ఆనందంగా ఉందని అన్నారు.

**బిజెపి,బిఆర్ఎస్ రెండూ ఒకటే - కాంగ్రెస్ నియోజకవర్గ పరిశీలకులు కుమారస్వామి మంగళం.**

బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అంతర్గత రహస్య ఒప్పందాలతో ఎన్నికల్లో ప్రజల్లోకి వస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కర్ణాటకకు చెందిన సీనియర్ నాయకులు కుమారస్వామి మంగళం ఆరోపించారు. నియోజక వర్గంలో ఇంత పెద్ద ఎత్తున జన సమీకరణ జరుగుతుందంటే ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ప్రజల్లో పేరుకుపోయిందని ఆయన అన్నారు. ఇంతకన్నా నిదర్శనం వేరే లేదని షాద్ నగర్ నియోజకవర్గం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అసహనం పెరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి నచ్చిన, మెచ్చిన రీతిలో పాలించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. కర్ణాటక మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కూడా విజయభేరి మోగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆయా విభాగాలకు చెందిన వారు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# పచ్చదనం పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి**
- **సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరువిశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగాస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచారు. అనంతరం 8వ వార్డ్ శివ సాయి నగర్ లో ఏర్పాటు చేసిన సిసి రోడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ నవనీత జగదీష్, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాలప్ప, లింగం గౌడ్, చౌటకూరి మైపాల్ రెడ్డి, లింగారెడ్డి, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.





# విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**పటాన్ చెరువిశాలభారతి :** తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరీ భారీ బహిరంగ సభకు పటాన్ చెరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సోనియా గాంధీ ముఖ్య అతిథిగా హాజరైన సభకు రామచంద్రాపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కో ఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పీసీసీ మెంబెర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్లు సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, పుట్ట నర్సింగ్, టౌన్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, అంజి రెడ్డి,



మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్ శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్, స్టేట్ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ నరసింహ, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, అసెంబ్లీ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి**

**జిన్నారంవిశాలభారతి:** స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా క్లీనప్ డ్రైవ్ ప్రారంభించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పూరి జగన్నాథ్ టెంపుల్ పక్కనున్న పార్కులో చెత్తాచెదారాలు, గడ్డి మొక్కలను తొలగించారు. అనంతరం మొక్కలను నాటారు. స్వచ్ఛతా కార్యక్రమాలు ఉద్యమంలా చేపట్టాలని ప్రతి వార్డులో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను చంద్రారెడ్డి సూచించారు. మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆర్ ఓ శ్రీధర్, మేనేజర్ మల్లికార్జున్, టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్, పలువురు కౌన్సిలర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధుకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

- ముదిరాజుల ఆత్మగౌరవ రిలే నిరాహారదీక్షలు ప్రారంభం
- ముదిరాజులకు ఐదు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి



**పటాన్ చెరువిశాలభారతి:** నీలం మధుకు పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ జిన్నారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. దీక్ష శిబిరానికి బిజెపి నాయకులు నర్సింగరావు, దోమడుగు రమేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వామి గారు, పద్మశాలి కత్తుల సుజాత సంఘీభావం తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ నిర్ణయాత్మక శక్తిగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణలో అత్యధిక ఓటర్లను ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించి రాష్ట్రవ్యాప్తంగా ఒక్క టికెట్ కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఐదు టికెట్లు ఇవ్వాలని, పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కి కేటాయించాలని డిమాండ్ చేశారు. బహుజన బిడ్డ నీలం మధుకు టికెట్ కేటాయించడంతో పాటు ముదిరాజ్ సామాజిక వర్గానికి రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు టికెట్లు ఇచ్చేవరకు మా పోరాటం కొనసాగిస్తామన్నారు. టికెట్ ఇవ్వని పక్షంలో నీలం మధును సబ్బండ బహుజన సంఘాల తరపున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ మహేష్, జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, మాస్కూరి వెంకటేష్, సత్యా నారాయణ, శ్రీశైలం, గణేష్, భిక్షపతి, అశోక్, పర్వతాలు, శీను, శంకర్, నీలం సత్యా నారాయణ, మోత కృష్ణ, మత్స్యశాఖ, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక ప్రాంతాల వద్ద పారిశుద్ధ్యం మంచి నిర్ణయం

- స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్.
- వెంకటేశ్వర స్వామి దేవాలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు



**షాద్ నగర్,విశాలభారతి:** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చారిత్రాత్మక ప్రాంతాల్లో పారిష్కృద్ధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ కోసం ఆదివారం చారిత్రాత్మక ప్రాంతమైన జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పరిసరాలు పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వయంగా పారిశ్శుద్ధ పనుల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అంజయ్య స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తారని మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కమిషనర్ వెంకన్న పేర్కొన్నారు. చారిత్రాత్మక ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమం కోసం ఇలా సమయాన్ని కేటాయించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యం కోసం తమ వంతు కృషి చేయాలని స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బచ్చలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు కళ్ళారా చూసా..

- అన్నగా మీముందుకు వస్తున్న.... అధైర్యపడకండి అండగా ఉంటా.
- పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.



**షాద్ నగర్, విశాలభారతి:** ప్రజల కష్టాలను కళ్ళారా చూసినవాడిని అందుకే గ్రామాల్లో మీ అన్నయ్యగా మీ ముందుకు వస్తున్నా మీరు ఆశీర్వదిస్తే చాలు అండగా ఉంటా అంటూ బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని నందిగామ గ్రామంలో మహిళా మనులకు రెండు వేల విష్ణన్న రాఖీ రక్ష చీరల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుండి ప్రజల మధ్యలో ఉండి ప్రజల యొక్క కష్టసుఖాలు తెలుసుకొని మీ యొక్క కష్టాల్లో నా వంతు సహకారం తో మీ ఇంటి పెద్దన్న గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. కనుక మీ యొక్క ఆశీర్వాదం ఉంటే చాలని అన్నారు. నేను చేపట్టిన 26 సేవా కార్యక్రమాల ద్వారా మీ అందరికి సుపరిచితుడిగా మీ మధ్యకు రావడం జరిగిందన్నారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం కనుక ఏ కార్యక్రమం చేపట్టిన నేను మహిళల కోసం కార్యక్రమాలు చేపడుతున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఆడపడుచుకు రాఖీ కానుక అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగాను అని అన్నారు. యువతీ యువకులు ప్రమాదాల బారిన పడకుండా ఉచితంగా 20వేల మందికి లైసెన్స్ లు, ఉచితంగా హెల్మెట్ లను కూడా అందించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్క కుటుంబం సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, మల్చలం మురళి, లష్కర్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి, గడ్డమీది శ్రీనివాస్, అగ్గి ప్రవీణ్ గౌడ్,మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిపాలన వికేంద్రీకరణతో సుపరిపాలన

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- దయారా గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం

**పటాన్ చెరువిశాలభారతి :** చిన్న మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటు ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండల పరిధిలోని దయారా గ్రామంలో 85 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన దయారా గ్రామపంచాయతీ పరిధిలో గత ఐదు సంవత్సరాల కాలంలో 13 కోట్ల 75 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. దయారా గ్రామ పరిధిలో రెండు కోట్ల యాభై లక్షల రూపాయలతో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేవానందం, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు పాండు యాదవ్, కృష్ణ, సీనియర్ నాయకులు రాజు, పంచాయతీరాజ్ డిఇ సురేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ మొక్కవోని కృషితోనే ప్రత్యేక తెలంగాణ సాకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరువిశాలభారతి:** సీఎం కేసీఆర్ అకుంటిత దీక్ష, మొక్కవోని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారం అయిందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి దశ ఉద్యమం నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి తెలంగాణ సమాజంలో ఉన్న పడి ఉంటుందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు 10 సంవత్సరాల కాలంలో బంగారు తెలంగాణగా రూపాంతరం చెందుతోందని ఆనందం వ్యక్తం చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అభివృద్ధికి ప్రత్యేకంగా నిలుపుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## తెలంగాణ సాధన అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**నత్తి మైసయ్య**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి జ్ఞాన మాల సమర్పించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆదివారంతో ఈ కార్యక్రమం 239 వారాలకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య. పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులు ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగాలకు వేల కట్టలేమని కొనియాడారు. నిజాం పాలన నుండి తెలంగాణను విముక్తి చేయుటలో సాయుధ పోరాటం సాగించి అమరులైన పోరాట యోధులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సాధించిన తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలని పేదలందరికీ సామాజిక రాజకీయ సమన్యాయం జరిగినప్పుడు మాత్రమే అమరల త్యాగాలకు ఫలితం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కామగల బాబు, రాపూలు శ్రీరాములు, శ్రీరాముల జ్ఞానేశ్వర్, ఈత కోట గోపాలకృష్ణ, ఏ రాజేష్, బండారి సాయి, సవరపు బయన్న, నాసిక్ ప్రభాకర్, శ్రీకాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు

## పెరియార్ జయంతిని కుల అసమానతల నిర్మూలన పోరాట దినంగా పాటిద్దాం

**కె ఏ ఎన్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎర్రమోహన్ కృష్ణ.**



షాద్ నగర్,విశాలభారతి: పెరియార్ జయంతి అయిన సెప్టెంబర్ 17 కుల అసమానతల నిర్మూలన పోరాట దినంగా పాటిద్దామని కె ఏ ఎన్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎర్రమోహన్ కృష్ణ పిలునిచ్చారు. ఆదివారం పెరియార్ జయంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరియార్ 140వ జయంతి సందర్భంగా 2019లో ఆవిర్భవించిన కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆవిర్భవించిందన్నారు. పల్లెలు, పట్టణాలు తిరుగుతూ 50 ఏళ్లకు పైగా ప్రజా చైతన్యం కలిగిస్తూ సామాజిక, సాంస్కృతిక, విప్లవాన్ని తీసుకురావడానికి నిరంతరం శ్రమించారని,పెరియార్ తీసుకువచ్చిన స్వాభిమానా సామాజిక న్యాయ ఉద్యమాలు దేశంలోనే పేరెన్నికగన్నవిగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో చౌలపల్లి రమేష్ , కావలి లక్ష్మయ్య, పానుగంటి కుమార్, కడుపు గణేష్ , సొంటె నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం బాగ్ లింగంపల్లి లోని సాయిబాబా ఆలయం వద్ద బిజెపి సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, నైషధం సత్యనారాయణ, అరుణ్ కుమార్, జ్యోతి తో కలిసి మట్టి వినాయకులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి సాగర ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం.. మట్టి వినాయకులను పూజించి.. కాలుష్యాన్ని నివారించి... భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.

## 'సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు'




**తుర్కయంజాల్, విశాలభారతి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వక్రభాష్యాలు చెబుతూ చరిత్రను వక్రీకరిస్తున్నాయని సీపీఎం జిల్లా నాయకులు డి.కిషన్ ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని సీపీఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాగార్జునసాగర్ రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు జె.ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం పుణికి పుచ్చుకున్న కమ్యూనిస్టుల ప్రాధాన్యం తగ్గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలను, యువతను తప్పుదారి పట్టిస్తూ చరిత్రను కనుమరుగు చేసేందుకు మతోన్మాద శక్తులు పూనుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు యం.సత్యనారాయణ, యం.జే ప్రకాష్ కారత్, ఐ.భాస్కర్, కె.అరుణ్ కుమార్, బి.శంకరయ్య, కె.శారద, కె.పద్మ, ఎన్.యాదగిరి, మాధవరెడ్డి, యం.యాదయ్య, యం.సంజీవ, పి.మధు పి.అరవింద్, డి.ప్రేమాజీ, ఐ.కృష్ణ, యం.ఆంజనేయులు, బి.మల్లేష్, కె.వెంకటకృష్ణ, బి.రాములయ్య, టి.కృష్ణకుమార్, బి.మాల్యాద్రి, బి.శ్రీనునాయక్, జాఫర్, మహేష్, రమేష్ గుజ్జం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంచకర్మల సృష్టి కర్మ విశ్వకర్మ

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **గుమ్మడిదలలో ఘనంగా విశ్వకర్మ జయంతి**

**పటాన్ చెరు(గుమ్మడిదల)విశాలభారతి:** పంచ కర్మల సృష్టికర్త విశ్వకర్మ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గుమ్మడిదల, బొల్లారంలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని అన్నారు. చట్టసభలు, నామినేటెడ్ పోస్టుల్లోను ప్రాతినిధ్యం కల్పిస్తున్నారని అన్నారు. బీసీ బందు ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, నాయకులు, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్..**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని విశ్వకర్మల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. బీసీ బందు ద్వారా విశ్వకర్మ కులస్తులకు ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు శ్రీధర్ చారి, దయానంద్ చారి, చంద్రశేఖర్ చారి, రాజు, ధనరాజ్ గౌడ్ పాల్గొన్నారు.





## న్యూ ఎంఐజి కాలనీలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరువిశాలభారతి :** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ ఎంఐజీ కాలనీలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పశాస్త్రజ్ఞుడు విశ్వకర్మకి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమకు సాధన తోడైతే సంపద సిద్ధిస్తుందని దేశానికి తెలియజేసిన మహోన్నత శిల్ప శాస్త్రజ్ఞుడు విశ్వకర్మ అని బహుజన అని అన్నారు. కులవృత్తుల వికాసంలో విశ్వకర్మ చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. తొలి తరం శాస్త్రవేత్త విశ్వకర్మ రూపొందించిన పనిముట్లతో కుల వృత్తులు ఆర్థిక పరిపుష్టి సంతరించుకొని అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. నేటితరం విశ్వకర్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రవిచారి,నారాయణచారి, కృష్ణమ్మచారి, మధు పంతులు, గోవర్ధన్ చారి,అశ్విని గారు,నరసింహ చారి, మధు చారి, శివ చారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మచారి, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
సోమవారం,
18 సెప్టెంబర్ 2023
హైదరాబాద్




## లెజెండరీ జాతీయ అవార్డు అందుకున్న జంగన్న గౌడ్

**చిక్కడపల్లి,విశాలభారతి:** సామాజిక సేవ రంగంలో విశిష్ట సేవలందిస్తున్నందుకు గాను సంగారెడ్డి జిల్లా ఎద్దు మైలారం కు చెందిన జి జంగన్న గౌడ్ లెజెండరీ జాతీయ అవార్డు ను అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం చిక్కడ పల్లి త్యాగరాయ గాన సభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాచకొండ డిప్యూటీ కమిషనర్ రావుల గిరిధర్, సరస్వతి మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ, మదన్మోహన్ ఆచార్య హాజరై సేవ రంగంలో సేవలు అందిస్తున్న జి జగ్గన్న గౌడ్ కు లెజెండరీ జాతీయ అవార్డును ప్రధానం చేశారు. అనంతరం జగ్గన్న గౌడ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారానే గుర్తింపు వస్తుందన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి పలువురు ప్రశంసిస్తూ అవార్డులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు సేవరత్న, జాతీయ నంది అవార్డు, ఉగాది పురస్కారం అందుకోవడం జరిగిందని ఇప్పుడు లెజెండరీ జాతీయ అవార్డు అందుకోవడం నాలో మరింత సేవ చేసేందుకు బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ మేడ్చల్ కు పట్టణ ప్రజలు కృషి చేయాలి

**చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి**

**మేడ్చల్,విశాలభారతి:** స్వచ్ఛత హీ సేవా 2023, ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 లో భాగంగా మేడ్చల్ పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలనే ఉద్దేశ్యంతో మునిసిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి, కమిషనర్ టిఎస్విఎన్ త్రిల్లేశ్వర్ రావ్ ఆధ్వర్యంలో 10వ వార్డు జైన్ మందిర్ వద్ద స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మునిసిపల్ సిబ్బంది, ప్రజల తో "స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్" ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలంతా స్వచ్ఛత ఉద్యమంలో భాగం పంచుకోవాలని కోరారు. పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి వీధి అంతటా స్వచ్ఛతను పాటించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండడం సాధ్యం కాదని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత ఉద్యమంలో ప్రజలంతా పాల్గొని స్వచ్ఛ మేడ్చల్ కు కృషి చేయాలని కోరారు. మహాత్మ గాంధీ భారత దేశాన్ని ఒక స్వాతంత్ర రాజకీయ భారతమే కాకుండా పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన దేశం కావాలని సంకల్పించారని, వారి సంకల్పాన్ని నిజం చేయడానికి మన వంతు కృషిగా మన పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బత్తుల శివ కుమార్ యాదవ్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహా రెడ్డి, మేనేజర్ శ్రీదేవి ,ఇంచార్జ్ ఆర్ ఓ రామ్ చందర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి , మునిసిపల్ సిబ్బంది ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**మేడ్చల్, విశాలభారతి:** తెలంగాణ విమోచన దినం సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మునిసిపల్ పరిధిలోని 9వ వార్డులో గిర్మాపూర్ శివాజీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగరేశారు. అదే విధంగా గిర్మాపూర్ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు బుల్లి వెంకటేష్, రామారం జనార్దన్ రెడ్డి, బండి విష్ణు గౌడ్, చెల్కల బాల్ రెడ్డి,చీర్ల సత్యనారాయణ, బొక్క అంజి రెడ్డి, వంగేటి రాజి రెడ్డి, వంగేటి హనుమంత్ రెడ్డి,బొక్క జనార్దన్ రెడ్డి, వంగేటి బాబుల్ రెడ్డి, పి.రాజు, రాఘవ రెడ్డి,రాగం ఆనంద్, సర్దార్, బండి సాయి గౌడ్, బండి నిఖిల్ గౌడ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ జెండాను అవమానించిన మంత్రి

**శామీర్ పేట్,విశాలభారతి:** తెలంగాణ సమైక్యత దినోత్సవ సందర్భంగా మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి కలెక్టరేట్ ఆవరణలో మంత్రి మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ సందర్భంగా మల్లారెడ్డి చెప్పులతో విడవకుండా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఇది జాతీయ జెండాను అవమానించడమే అని స్థానిక ప్రజలు ,అధికారులు పేర్కొంటున్నారు. గతంలోనూ ఇదే విధంగా వ్యవహించిన మంత్రిపై విమర్శలు వచ్చాయి. అయినా తీరు మరకపోవడంతో ఆయనకు జాతీయ జెండా పట్ల గౌరవం లేదని,కనీస అవగాహన లేదని అంటున్నారు.






## విద్యార్థులు విద్యాలో రాణించాలి,సామాజిక సేవాలు చేయాలి

**ఐ ఎస్ ఓ విద్యా సంస్థల డెరైక్టర్ డా.వినోద వెంకట్ స్వామి ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**

**ఓయు,విశాలభారతి:** విద్యార్థులు విద్యా లో రాణించాలని, సామాజిక సేవాల్లో పాల్గొనాలని ఐ ఎస్ ఓ విద్యా సంస్థల డెరైక్టర్ డా.వినోద వెంకట్ స్వామి, చైర్మన్ టి.వెంకట్ స్వామి లు అన్నారు. ఐ ఎస్ ఓ విద్యా సంస్థల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీని ఆదివారం తార్నాక లోని మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. విద్యార్థులు క్రీడలు ,సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని అప్పుడు ఆరోగ్యం తో పాటుగా ఫిట్ గా ఉంటారు అన్నారు. తమ విద్యా సంస్థల్లో విద్యాను అభ్యశిస్తున్న విద్యార్థులకు సౌకర్యాలు కల్పనకు పెద్దపీఠం వేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థుల క్రమశిక్షణకు వారి ఉపాధి కల్పన కోసం కృషి చేస్తున్నట్లు మార్కెట్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటి తో విద్యా ను అందిస్తున్నట్లు వారు చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళశాల అసిస్టెంట్ డెరైక్టర్ రమ, డీన్ మరియు ప్రిన్సిపాల్ మనోహర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రదీప, వైస్ ప్రిన్సిపాల్ రాజశ్రీ,దివ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మ, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



### దక్షిణ భారతదేశాన్ని చైతన్యపరిచిన మహనీయులు

## పెరియర్ రామస్వామి నాయకర్

**ఓయూలో ఘనం గా జయంతి బోరెల్లి సురేష్**

**ఓయూ,విశాలభారతి:** దక్షిణ భారతదేశం లో మూఢనమ్మకాలకు, సనాతన ధర్మానికి వ్యతిరేకంగా దక్షిణ రాష్ట్రాలపై ఉత్తరాది రాష్ట్రాల పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ద్రవిడ నేలపై నడిపిన ద్రవిడ బహుజన సిద్ధాంతకర్త పెరియర్ రామస్వామి నాయకర్ అని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ అన్నారు.ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెరియర్ 145వ, జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "దక్షిణ భారతదేశ మొత్తాన్ని సైన్సు వైపు నడిపి విజ్ఞాన బాటలు వేసిన మహాయోధులు రామస్వామి నాయకర్ అని, సనాతన ధర్మం ముమ్మాటికి అసమాతలకు పునాది అని అలాంటి సనాతన ధర్మాన్ని భారత దేశంలో నివారించడమే పెరియర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు, పెరియర్ గారి జీవిత చరిత్రను భారతదేశంలోని అన్ని రాష్ట్రాల పాఠ్యపుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు సదన్ గారు, రాష్ట్ర నాయకులు చెవుల కిషన్, కల్వకుర్తి శ్రీశైలం, గోవిక్, నరేష్, ప్రసాద్, మల్లికార్జున్, దేవేందర్, మధు పాల్గొన్నారు.



## బసవేశ్వరాలయంలో 'అందెల' ప్రత్యేక పూజలు

**ఆలయంలో తాగునీటి కోసం బోర్‌డ్రిల్లింగ్**



**మహేశ్వరం, విశాల భారతి:** నియోజకవర్గంలోని జల్ పల్లి మున్సిపాలిటీ.. శ్రీరాంనగర్ కాలనీలో శ్రావణమాస సమాప్త కార్యక్రమంలో భాగంగా బసవేశ్వర స్వామి ఆలయంలో మహేశ్వరం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామి ఆలయంలో తాగునీటి కోసం అందెల శ్రీరాములు తన సొంత ఖర్చులతో బోర్ డ్రిల్లింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శాంతకుమార్, కౌన్సిలర్లు ప్రశాంతి శ్రీధర్ గౌడ్, బుడమల యాదగిరి, హరికృష్ణ, శాంతమ్మ, మనోజ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.